23

# యెరూషలేములో సంఘ స్థాపన మరియు అభివృద్ధి

## క్రీ.శ. 30-35[1] (అపొ. 1-7)

### I. సంఘ స్థాపన. (అపొ. 1, 2.)

**1. సంఘమునకు మూల కేంద్రం; పది దినాలు వేచియుండడం.** – ఆరోహణం తరువాత యెరూషలేములో నిలిచియున్న శిష్యుల సంఖ్య నూట యిరువది. గలిలయలో ఉన్నవారితో కలిసి అందరు కనీసం అయిదు వందలకు మించి యుంటారు (1 కొరింథీ. 15:6). వాగ్దానం చేయబడిన ఆత్మకొరకు వేచియుండి అనుదినం ప్రార్థనలో గడుపుతున్న వారు నూట యిరువదిమంది. వేచియుండే ఈ దినాల్లో, ఆత్మహత్య చేసికొని తన అపొస్తలత్వాన్ని పోగొట్టుకున్న యూదా స్థానంలో, పేతురు యొక్క సలహా మేరకు, మత్తీయను ఎన్నుకొని ఆ స్థానాన్ని భర్తీ చేశారు. అపొస్తలునికి ఉండవలసిన తప్పని సరియైన యోగ్యత క్రీస్తుయొక్క పునరుత్థానాన్ని గూర్చి సాక్ష్యమిచ్చుటకుగాను ఆయనను గూర్చి వ్యక్తిగతంగా ఎరిగియుండాలి (అపొ. 1:21, 22; 1 కొరింథీ. 9:1).

**2. పరిశుద్ధాత్మ బాప్తిస్మం.** – ఎ. సమయము, సాధనలు. – క్రీస్తు పస్కా సమయములో చనిపోయారు: ఏభై రోజులకు, పండుగలలో రెండవ గొప్పదైన పెంతెకొస్తున ఆత్మ వచ్చాడు. బలముగా వీచు గాలివంటి శబ్దంగాను, జ్వాలాగ్ని కాకపోయినను అగ్నిజ్వాలల వంటి – నాలుకలు విభాగింపబడినట్టుగాను – పరిశుద్ధాత్మ చెవికి వినబడుతూ, కంటికి కనబడుతూ వచ్చాడు.

బి. అపొస్తలులపై పరిశుద్ధాత్మ ప్రభావం. – ఆ పన్నిద్దరిలో ఆయన ప్రభావం అప్పటి కప్పుడు జరిగినది, శక్తివంతమైనది, మార్పు తెచ్చినదై (రూపు దిద్దునదై) యుంది: “అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి” (అపొ. 2:4). మానవాతీతమైన గ్రహింపును శక్తియు మాత్రమే తత్ ఫలితములై యుండలేదు. వారు నైతికంగా రూపు దిద్దబడ్డారు. అక్కడనుండి రాజ్యమును గూర్చి మాంసయుక్తమైన భావాలు లేవు, దానిలో ప్రధాన స్థానాల కొరకైన దెబ్బలాట కూడా లేదు.

సి. దానియొక్క రుజువైన విలువ. – తాను తండ్రి వద్దకు వెళ్లేదానితో ఆదరణకర్త వారి వద్దకు రావడాన్ని ప్రభువు ముడిపెట్టారు (యోహాను 15:26, 27; 16:7ను

7:39; అపొ. 2:33తో పోల్చి చూడు). భూమి తన ప్రభువుని నిరాకరించిన దానికి పరలోకపు జవాబే పెంతెకొస్తు; ముండ్ల కిరీటము మహిమా కిరీటంగా మార్చబడినట్టున్నూ, వారి జాతీయ పాపానికిని, ప్రభువైన యేసే మెస్సీయాయైయున్నాడనే రుజువునకును అది బహిరంగ ప్రకటనయైయుంది.

**డి. జన సమూహము మీద ప్రభావం.** – తక్షణమే అపొస్తలుల చుట్టు పోగై ఆశ్చర్య పడుతున్న జనసమూహానికి, అపొస్తలుల మీదికి వచ్చిన ఆత్మ బాప్తిస్మము ఒప్పించే, మార్చే శక్తియైయుంది; నిజంగానే, పరోక్షంగా, అయినప్పటికిని శక్తివంతంగా, పేతురు పెదవుల గుండావచ్చిన సువార్త ద్వారా.

**3. పేతురు ప్రసంగము; ఫలితాలు.** – ప్రసంగించినవాడు పేతురు; శ్రోతలు, రమారమి ఇరవై దేశాల్లో జన్మించిన యూదులు. (పరజన) ద్వేషానికి పరిచయములో తగిన జవాబు యిచ్చిన తరువాత, యేసే క్రీస్తయి ఉన్నాడని (1) పలువురికి ఎరుకైయున్న ఆయన కార్యములవలనను; (2) స్పృహ లేకుండనే దుష్టులైన మనుష్యులద్వారా జరిగినను దేవుని సంకల్పమునుసరించి జరిగిన ఆయన మరణమువలనను; (3) ప్రవక్తలచే ముందుగా ప్రవచింపబడి, అపొస్తలులచే రుజువు చేయబడిన ఆయన పునరుత్థానము వలనను; (4) ఆయన తండ్రి కుడిపార్శ్వమునకు హెచ్చింపబడినది ప్రవక్తలద్వారా ముందుగా చెప్పబడి, పెంతెకొస్తు అద్భుతం ద్వారా స్థిరపరచబడినందువలనను –అతడు రుజువు చేస్తాడు.

దానికి ఫలితాలు (1) తీవ్రమైన ఒప్పింపు; "వారు హృదయమందు పొడవబడిన వారై" (అపొ. 2:37); (2) "మేమేమి చేయవలయును"?అనే (అపొ. 2:37) ప్రశ్ననడిగారు. (3) స్పష్టమైన జవాబు: "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపొ. 2:38). (4) తత్క్షణమైన విధేయత: "అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" (అపొ. 2:41); (5) "అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి" (అపొ. 2:42).

పెంతెకొస్తును "సంఘము యొక్క జన్మదినము" గా చెప్పవచ్చు.

## II. యెరూషలేములో సంఘము వృద్ధిచెందుట. (అపొ. 3-7.)

**1. యూదులనుండి తొలి హింస.** – పెంతెకొస్తు అయిన వెంటనే పేతురు యోహానులు దేవాలయపు ద్వారము వద్ద ఒక కుంటి వానిని స్వస్థపరచారు. చుట్టుపోగైన జనము, పెంతెకొస్తు దినాన్ని వెంబడించు అవకాశాన్ని పేతురుకు కల్పించారు. పునరుత్థాన ప్రకటనను సహింప సాధ్యముకాని సద్దూకయ్యులు ఆ ప్రకటనకు అంతరాయం కలిగించారు; ఆ అపొస్తలులిద్దరు చెరసాలలో వేయబడ్డారు. ఏదియెలాగున్నా, పేతురు ప్రకటన శిష్యుల సంఖ్యను అయిదువేలకు పెంచింది. మరునాడు పేతురు యోహానులు సన్‌హెడ్రిన్ ఎదుటికి పిలువబడ్డాడు. అందులో ఎక్కువమంది సభ్యులు సద్దూకయ్యులు;

ఆ అద్భుతం ఏ అధికారాన్నిబట్టి జరిగించారని వారు అపొస్తలుల నడిగారు. ప్రభువైన యేసు అధికారాన్నిబట్టి వారాపని జరిగించారని, మరి ఏ యితర నామమున రక్షణ లేదనియు వారు తమ న్యాయాధిపతులకు ధైర్యంగా తెలిపారు. అధికారులు జరిగిన అద్భుతాన్ని కాదనలేరు, మరియు భయపెట్టడంతో తమ్మును తాము తృప్తిపరచుకొని వారు అపొస్తలులను పంపివేశారు.

**2. లోపలనుండి అపాయాలు; అననీయ, సప్పీరాలు. –** క్రైస్తవ కనికరమునకు యెరూషలేము సంఘము మాదిరిని చూపుతోంది (అపొ. 2:44, 45; 4:34–37). అది తప్పక చేయవలసిందేమీ కాదు (అపొ. 5:3, 4), కాని అది సంపూర్తిగా అప్పటికప్పుడే కలిగింది. అది సార్వత్రికమయ్యిందో లేక స్థిరమయ్యిందో కాదు. అది యెరూషలేము సంఘములోనుండి కలిగింది మాత్రమే, అయితే అపొస్తలుల సంఘమంతటిలో అది విశేష లక్షణమైయుంది. అననీయ సప్పీరాలు తమ ఆస్తిలో, కొంత భాగమును దాచుకొని, దుష్ట స్వభావముతో నడిపింపబడినవారై కొంత అపొస్తలుల యొద్దకు తెచ్చారు. పేతురు వారి స్థితిని వెంటనే బట్టబయలు చేయడం, వెంటనే వారు అతని పాదముల వద్ద పడి చనిపోవడం, సంఘమంతటిని భయముతో నింపింది. మతంలో జరుగని దానికి విరోధంగా క్రొత్త సమాజాన్ని ఆరంభించే స్థితిలో అది నిలిచియుంది. పన్నెండు మందిలో మొదటి మరణం ద్రోహి ఆత్మహత్యవలన కలిగింది, మరియు అపొస్తలులు ఆరంభించిన సంఘములో తొలి మరణాలు వేషధారులు, అబద్ధికులకు జరిగినట్టు గుర్తింపవచ్చు.

**3. యూదులనుండి రెండవ హింస. –** అననీయ సప్పీరాల మరణం నీతి క్రమశిక్షణను జరిగించినందున సువార్త శక్తి ప్రబలమయ్యింది. సన్‌హెడ్రిన్ అపాయ సూచనగా హెచ్చరింపబడి కోపముతో కూడిన వాళ్ళై అపొస్తలుల నందరిని చెరసాలలో వేయించారు. దేవునితో వారికి యింకా పని ఉంది; మరియు దేవదూత చెరసాల తలుపులను తెరిచి, సువార్త ప్రకటించడానికిగాను వారిని దేవాలయానికి పంపాడు. వింతగా వారు తప్పించుకొనిన దాని విషయములో భ్రమ చెందినవారై, అధికారులు సభ యెదుటికి వారిని రప్పించారు. మనుష్యులకంటే దేవునికి తాము లోబడవలసియుందని అపొస్తలులు తమ ఉద్దేశాన్ని ప్రకటన చేశారు; గమలియేలు సలహాననుసరించి వారిమీద హింసా విధానాన్ని అనుసరించకుండ అణుచుకున్నారు. గమలియేలు పరిసయ్యుడు, అతడు పౌలుకు ఉపదేశకుడైయున్నాడు (అపొ. 22:3). అతడిలా అన్నాడు: "... ఈ ఆలోచనయైనను ఈ కార్యమైనను మనుష్యులవలన కలిగినదాయెనా అది వ్యర్థమగును. దేవునివలన కలిగినదాయెనా మీరు వారిని వ్యర్థపరచలేరు" (అపొ. 5:38, 39). ఆరంభ హింసా విధానంలో పరిసయ్యులు ఎలాటి చురుకైన భాగాన్ని తీసికోనట్టనిపిస్తుంది.

**4. తొలి శ్రమ విభజన. –** సంఘం త్వరలోనే సర్వ సమ భావము గలదిగా మారి పోయింది. పెంతెకొస్తు దినాన పేతురుకు చెందిన పలురకాలైన శ్రోతలు (అపొ. 2:8–11) త్వరలోనే సంఘంలో రెండు భాగాలు వారుగా తేలిపోయారు. పాలస్తీనాకు వెలుపటి దేశాల్లో యూదుల రక్తానికి పుట్టిన జనులను హెల్లేనీయులు అంటే "గ్రీకు భాష మాట్లాడే యూదులనబడ్డారు." పాలస్తీనా యూదులకు లేక "హెబ్రీయులకు" తారతమ్యంగా ఉన్నట్టు తరచుగా వారు కార్యగ్రంథంలో కన్పిస్తారు. ఈ రెండు తరగతుల

మధ్య నెలకొన్న అసూయ తొలి శ్రమ విభజనకు దోహదం చేసింది. సంఘ నిర్వహణ అనేది క్రమేణా కలిగింది. మొదటిలో, అపొస్తలులే ప్రతి పనిని నిర్వహిస్తూ ఉండేవారు. అనుదిన భోజన పంపకం విషయంలో పెదుగుతున్న అసూయను శాంతిపరచడానికిగాను, అపొస్తలుల సిఫారసు మేరకు, గ్రీకు పేర్లు కలిగిన ఏడుగురు పురుషులను సంఘం ఏర్పరచుకొంది – వారు ఆ పనికి నియమింపబడ్డారు. ఈ విధంగా పరిచారకుల పని ఆరంభమయ్యింది. ఆ విధంగా అపొస్తలులు ప్రార్థనకును, వాక్య పరిచర్యకును తమ్మును తాము అప్పగించుకో గలిగారు. దీనివలన మంచి ఫలితం వచ్చింది; సువార్తకు ఎక్కువ విజయాలు ప్రాప్తించాయి, యాజకులలో అనేకులు విశ్వాసానికి విధేయులయ్యారు.

**5. తొలి క్రైస్తవ హతసాక్షి** (6:8–7:60). – తాను ఎరిగిన దానికంటె శ్రేష్ఠంగా సంఘం ఏర్పరచుకొన్నది. ఏడుగురు పరిచారకులలో ఒకడైన స్తెఫను, హెల్లేనీయులైన విధవరాండ్రకు భోజనాలు పంచడంతో ఆరంభించి, త్వరలోనే హెల్లేనీయుల సమాజ మందిరాల్లో జీవాహారాన్ని కూడా పంచిపెట్ట నారంభించాడు.

ఈ సమయంవరకు, ప్రభువు యొక్క శిష్యులు యూదుల్లో ఒక వింతైన తెగగా యూదులచేతనే గుర్తింపబడ్డారు. అన్యజనులు యిందులో చేర్చబడేలా విశాలపరచబడు తుందని స్పష్టమైన ఏ ఆలోచన లేకపోయింది. అధికారపూర్వకమైన ఆజ్ఞచేత యూదామతం రద్దు చేయబడుతున్న విషయాన్ని స్తెఫను స్పష్టంగా చూడనారంభించాడు. ఇది యూదుల నందరిని తమ సున్నితమైన స్థానంలో తాకింది. హెల్లేనీయులు వాదంలో ఓడింపబడి హింసకు దిగారు. మరియు ఇప్పుడు పరిసయ్యులు చురుకుగా పని చేయనారంభించారు. రెండవ హింసాకాండలో పేతురును కాపాడినట్టు గమలియేలు కన్పించాడు; మూడవ దానిలో, తన విద్యార్థియైన పౌలు స్తెఫనును చంపడంలో పాల్గొన్నాడు. యెరూషలేము సంఘంలో అత్యధికంగా అభివృద్ధి చెందిన స్తెఫను తొలి క్రైస్తవ హతసాక్షిగా మారి పోయాడు. తన బోధకుని స్వభావంతోనే ప్రార్థించుతూ ప్రాణం విడుస్తాడు: "ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దంతో పలికెను" (అపొ. 7:60). సంఘం స్తెఫనును పోగొట్టుకొని, త్వరలోనే పౌలును పొందింది. అగస్టీన్‌తో కలిసి మనం యిలా చెప్పవచ్చు.

స్తెఫను ప్రార్థించియుండకపోతే
సంఘం పౌలును కలిగియుండేది కాదు.

---

సూచన

[1]సంఘ స్థాపనకు మరొక డేట్ క్రీ.శ. 33.